క్లుప్తంగా

జల్ జీవన్ మిషన్ పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కృష్ణచైతన్య

నరసన్నపేట: స్థానిక పంచాయతీలోని పలు వీధుల్లో చేపడుతున్న జల్ జీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్లకు, కాంట్రాక్టర్లకు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య సూచించారు. మారుతీనగర్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతు రామారావు, గుప్త, ఎస్.కృష్ణబాబు, వార్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గ సభ్యులు

జలుమూరు: చల్లవానిపేట ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి కోరాడ వైకుంఠరావు అధ్యక్షతన మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.హర్షవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.పురుషోత్తమరావు, కార్యదర్శులుగా ఎ.సంతోష్ కుమార్, సి.హెచ్.సింహాచలం, బి.భాస్కరరావు, ఐ.రామకృష్ణ, కె.శ్రీదేవి, ఎం.స్వర్ణలత, ఎ.రాజు, సహ అధ్యక్షులుగా కె.రాజారావు, ఎల్.విజయలక్ష్మి, గౌరవ అధ్యక్షుడిగా జి.రాము, జిల్లా కౌన్సిలర్‌గా యు.అప్పలసూర్యనారాయణ ఎన్నికయ్యారు.

పరామర్శ..



నిత్యావసరాలు అందజేస్తున్న మామిడి శ్రీకాంత్

పాతపట్నం: మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాసి కాంతమ్మ కుటుంబాన్ని రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శనివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పాసి కాంతమ్మకు చెందిన ఇల్లు కాలి బూడిదైంది. సర్వం కోల్పోయారు. కాంతమ్మ కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యవసర సరులను శ్రీకాంత్ అందజేశారు. ఆయనతోపాటు అంపోలు మన్మధరావు, గోల సతీష్, పాసి నూకయ్య, చంద్రశేఖర్ ఉన్నారు.


మత్స్యకారుల సంక్షేమానికి కృషి



ఫిష్ ఆంధ్రా లాంజ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మత్స్యకారుల తలసరి ఆదాయం పెంచేందుకే ఫిష్ ఆంధ్రా పథకాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ప్రభుత్వం రూ.50 లక్షలతో పిన్నింటి లక్ష్మికొండకు మంజూరు చేసిన ఫిష్ ఆంధ్రా పథకం లాంజ్‌ను మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా కొత్తూరులోని గోగుల రామారావునాయుడు షాపింగ్ మాల్‌లో ఎమ్మెల్యే ప్రారంభించారు. 40 శాతం రాయితీపై ఫిష్ ఆంధ్రా లాంజ్‌కు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో మొదటి విడతగా తొమ్మిది మందికి మంజూరు కాగా.. కొత్తూరు మండలానికి ఒకటి మంజూరైందన్నారు. సర్పంచ్ పడాల కృష్ణవేణి, జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతిరావు, డీపీఎం షణ్ముఖరావు, బీసీ ఫిషరీష్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకృష్ణ పార్వతి, తహసీల్దార్ చక్రవర్తి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్, గోగుల బాలచంద్రబాబు నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వంట పాత్రల పంపిణీ



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న నాయకులు

బూర్జ: మండలంలోని ఓ.వి.పేట జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీకి వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు ఆధ్వర్యంలో మంగళవారం వంట పాత్రలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలనువిద్యార్థులు సద్వినియోగం పర్చుకోవాలన్నారు. స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, సీహెచ్ నారాయణ స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం



పొందూరు: కేశవదాసుపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కేసవదాసుపురంలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, నాయకులు మొకర శంకర్, గాడు నాగరాజు, వండాన సూరప్పనాయుడు, చిరంజీవి, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

జలుమూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లక్ష్యమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కామినాయుడుపేట, అక్కురాడ కాలనీలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్ నారాయణమూర్తి తీసుకెళ్లారు. గడపగడపకు నిధులతోఈ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందించినా పోడుభూమి అని వస్తుందని, ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను వంజరాపు సరస్వతి, చల్ల సింహాచలు తదితరులు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జలుమూరు: అక్కురాడలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

అన్ని వర్గాలకు సమన్యాయం

- సీఎం జగన్ దళితుల పక్షపాతి
- మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా భారతమ్మ



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు భారతమ్మ, తదితరులు

జలుమూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దళితుల పక్షపాతి అని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించారని జలుమూరు మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలు గొండేల భారతమ్మ అన్నారు. అంధవరం పంచాయతీ పెద్దలతో కలిసి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రుల పదవులు ఇచ్చి ఎంతో గౌరవించారన్నారు. నరసన్నపేటలోనూ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కూడా ఎస్సీలకు జలుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించారన్నారు. ఎస్సీ సామాజిక వర్గం ధర్మాన కుటుంబంతోనే ఉంటుందన్నారు.

మార్కెట్ కమిటీ నియామకం..

జలుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా గొండేల భారతమ్మ, వైస్ చైర్మన్‌గా బొంగు కొండయ్య, మెంబర్లుగా వాన గోవిందరావు, కూన జగన్నాయకులు, డి.రమణమూర్తి, మామిడి రోజాకుమారి, పి.హరిప్రసాద్, వై.నీలవేణి, ఎ.భాను, రావాడ ఉమ,మెయిద్దీన్, పద్మావతి, పి.సూర్యానారాయణ, గణపతిరావు ఉంటారన్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణచైతన్యకు, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ పద్మప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు ఆదిబాబు, మాజీ సర్పంచ్ పి.తవిటి నాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పిట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం



మాట్లాడుతున్న ఎస్సీ సెల్ నాయకులు

నరసన్నపేట: నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల పంపకంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య సామాజిక న్యాయం పాటిస్తున్నారని, వారికి అండగా ఉంటామని నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు మంగళవారం ప్రకటించారు. జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ మహిళ గొండేల భారతమ్మకు ఇవ్వడాన్ని వీరు స్వాగతించారు.

స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చ గణేష్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోటిపల్లి శ్రీను, నరసన్నపేట, పోలాకి మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు సతివాడ రామినాయుడు, కె.లక్ష్మణరావు, ఎంపీటీసీ డేవిడ్ (శ్రీనివాస్), నరసన్నపేట సోషల్ మీడియా కన్వీనర్ రాములు విలేకర్లతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని, కార్పొరేషన్ పెట్టి తమ వర్గాల అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. జలుమూరు, సారవకోట మండలాలకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులను ఎస్సీలకు ఇవ్వడంతో వైఎస్సార్‌సీపీలో తమ గౌరవం రెట్టింపు అయిందన్నారు. నరసన్నపేటలో సామాజిక న్యాయం లేదని, పదవుల పంపకంలో కొన్ని కులాలకు అన్యాయం చేస్తున్నారని టీడీపీ నాయకులు చేస్తున్న విమర్శలను ఖండించారు. ఈ సందర్భంగా వీరు ఎమ్మెల్యే కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు.

కులగణన పక్కాగా నిర్వహించాలి



మాట్లాడుతూ డీఎల్‌డీఓ అలువేలు మంగమ్మ

సారవకోట: ఈ నెల 27 నుంచి జరగనున్న కుల గణనను పక్కాగా నిర్వహించాలని టెక్కలి డివిజన్ డీఎల్‌డీఓ అలువేలు మంగమ్మ సూచించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు కుల గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల గణనకు కేటాయించిన ప్రత్యేక యాప్‌లో ప్రతీ ఒక్కరి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ రాంబాబు, జిల్లా గణాంకాధికారి బుచ్చిబాబు ఉన్నారు.

ఎల్.ఎన్.పేట: ఈ నెల 27వ తేదీ నుంచి చేపట్టనున్న కులగణన సర్వేను పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ ఆర్ కాశీప్రసాద్ అన్నారు. మండలంలోని కరకవలస గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లతో మంగళవారం సమావేశం అయ్యారు. కులగణన సర్వేలో ప్రతీ కుటుంబాన్ని నమోదు చేయాలన్నారు. ఎవరైనా వలస వెళితే వారి వివరాలను సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. సర్వేపట్ల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈఓపీఆర్డీ ప్రభావతి పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో గుర్తింపురావాలి



సైన్స్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈఓ శ్రీధర్

పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఎంఈఓ బి.శ్రీధర్ అన్నారు. పాతపట్నం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌లో సేంద్రియ వ్యవసాయం–పర్యావరణానికి వరం ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది.

మంగళవారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయుడు అప్పలరాజును, విద్యార్థులు రోహిత్ శ్రీసాయి, ప్రదీప్‌ను ఎంఈఓ సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ధనుంజయరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినీ బ్యాంకింగ్‌పై అవగాహన

ఆమదాలవలస రూరల్: మహిళా స్వయం శక్తి సంఘాలు గ్రామాలలో మినీ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్న విధానాన్ని, అవలంబించాల్సిన పద్ధతులపై వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.కూర్మారావు అవగాహన కల్పించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రతి సంఘం పంచ సూత్రాలు పాటించాలన్నారు. బ్యాంక్ సేవింగ్ ఖాతా నుంచి సభ్యులందరి ఆమోదంతో అవసరం మేరకు నేరుగా సభ్యురాలి ఖాతాకు అప్పులు మంజూరు చేసుకోవచ్చన్నారు. మండల పరిధిలో ఇప్పటివరకు పొదుపు ఖాతాల నుంచి అప్పులుగా మంజూరు చేసిన సుమారు నాలుగు కోట్ల రూపాయలకు సంబంధించిన రీపేమెంట్ విధానాన్ని, అనుసరిస్తున్న పుస్తక నిర్వహణను, పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు ధనలక్ష్మి, రేణుక, ఉషారాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి



పాతపట్నం: మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్రామన్

పాతపట్నం: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి పాతపట్నం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెడ్పీ సీఈఓ రావాడ వెంకట్రామన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 18 ఏళ్లు నిండినవారికి ఓటు హక్కు కల్పించాలన్నారు. పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం తహసీల్దార్‌లు రవిచంద్ర, సరోజిని, చక్రవర్తి, మురళీమోహన్, ఎలక్షన్ డీటీ శైలజ పాల్గొన్నారు.

హిరమండలం: అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలని తహసీల్దార్ మురళీమోహన్ సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో హిరమండలం ఏబీ ప్రధాన రహదారిలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమన్నారు. మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఆమదాలవలస రూరల్: దేశంలో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లేనని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.గణపతిరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కృష్ణాపురం జంక్షన్ వరకు ఓటు హక్కు నమోదుపై బైక్‌లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎలక్షన్ డీటీ మురళీధర్‌నాయక్, రీసర్వే ఉప తహసీల్దార్ బాడాన శ్రీనివాసరావు, వీఆర్వోలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

నరసన్నపేట: అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకోవాలని నరసన్నపేట తహసీల్దార్ ఎ.సింహాచలం కోరారు. నరసన్నపేటలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ఆన్‌లైన్‌లో ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నరసన్నపేట ఎస్ఐ వై.సింహాచలం, వీఆర్వోలు, సర్వే అసిస్టెంట్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈఓపీఆర్డీ ఆనందరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సారవకోట: అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హనుమంతరావు అన్నారు. ఓటరు నమోదుపై సారవకోట, కుమ్మరిగుంట జంక్షన్, అలుదు గ్రామాల్లో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. డీటీ మధుబాబు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మళ్లీ, మళ్లీ జగనే సీఎం కావాలి

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరాలు తెలిపే డిస్‌ప్లే బోర్డులను గ్రామ సచివాలయాల వద్ద ఆవిష్కరించారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పెద్దలోడిగిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: చొర్లంగిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పోలాకి: మబగాంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: కరగాంలో సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



పాతపట్నం: బగందరలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు టి.ప్రవీణ్



జలుమూరు: అక్కురాడలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస రూరల్: నిమ్మతొర్లాడలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్



సరుబుజ్జిలి: రొట్టవలసలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు



పొందూరు: అచ్చిపోలవలసలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: మదనాపురంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: కుమ్మరిగుంటలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



కొత్తూరు: నివగాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: గేదెలవానిపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బాలల సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి



పొందూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పొందూరు: గ్రామస్థాయిలో బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్.గీత అన్నారు. పొందూరు ఐసీడీఎస్ కార్యాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు నిర్మూలన, పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాలల సంరక్షణ విభాగం లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి.లక్ష్మణరావు, సోషల్ వర్కర్ జనార్దన, శ్రీనివాసరావు, సూపర్ వైజర్లు అన్నమ్మ, రమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.